May – 2019



మన చంద్రగిరి

సాక్షి

సస్య రక్షణతో టమాటాలో అధిక దిగుబడి

గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఎండలు మండిపోతున్నాయి. వడగాలులు వీస్తున్నాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. భూగర్భ జలాలు తగ్గిపోయాయి. వచ్చే అరకొర నీటితో కూరగాయలు పండించే రైతులు సస్యరక్షణ చర్యలు తీసుకుంటే పంటను రక్షించుకోవడంతోపాటు అధిక దిగుబడి సాధించవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త పీఎస్ సుధాకర్ తెలిపారు. ముఖ్యంగా టమాట పంటకు తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యలను ఆయన వివరించారు.

వెర్రి తెగులు సోకిన టమాట, మొదలుకుళ్ళుతో చనిపోయిన టమాట చెట్టు

ఎర్రనల్లి తెగులు సోకిన టమాట చెట్టు

ఆకు ముడత వైరస్ సోకిన టమాట, కాయపగుళ్ళు, పసుపు రంగు జిగురు అట్ట



భూసార పరీక్షలపై అవగాహన

మట్టి సేకరించే పద్ధతిపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త

భాకరాపేట: భూసార పరీక్షలపై రైతులు అవగాహన కలిగి ఉండాలని రాస్-కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఆనంద్‌రాజ్ పేర్కొన్నారు. సోమవారం భూసార పరీక్షల ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తమ పండించే భూమి స్థితిని తెలుసుకోవాలన్నారు. ఉదజని సూచిక, పోషకాల శాతం తెలుసుకుని దానికి అనుగుణంగా ఎరువులు వాడాలన్నారు. భూసార పరీక్షల ద్వారా సమస్యాత్మక నేలలను గుర్తించి, బాగు చేసుకోవచ్చన్నారు. అలాగే మట్టి నమూనా సేకరణకు ఇది సరైన సమయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా దీన్‌దార్లపల్లె పంచాయతీ కుమ్మరపల్లె, బుడ్డారెడ్డిగారిపల్లె, రెడ్డివారిపల్లె రైతులకు భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు. నిక్రా ప్రాజెక్టు మేనేజర్ ఆనంద్‌రాజ్, రైతులు పాల్గొన్నారు.

సాక్షి Tue, 07 May 2019
https://epaper.sakshi.com/c/39164985



కేవీకేను సందర్శించిన అటారీ సంచాలకులు

రేణిగుంట, మే 4: రేణిగుంట మండలం ఆంజనేయపురం సమీపంలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)ను వ్యవసాయ సాంకేతిక వినియోగ, పరిశోధనా సంస్థ, భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి సంచాలకులు శనివారం పరిశీలించారు. వనస్థలి కేంద్రంలోని పలు ప్రదర్శనా క్షేత్రాలను పరిశీలించారు. స్వల్ప కాలిక పంటలైన మొక్కజొన్న, బేబీ కార్న్ లాంటి పంటలపై మంచి లాభాలు గడించేలా రైతులకు అవగాహన కల్పించాలని సాంకేతిక పరిశోధన బృందం అధికారులు రాస్ శాస్త్రవేత్తలకు సూచించారు. టమోటాకు ప్రత్యామ్నాయంగా ఆముదంను ప్రదర్శనా క్షేత్రాల ద్వారా ప్రవేశ పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సంచాలకులు డాక్టర్ వైజీ ప్రసాద్, పరిశోధనా సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుధాకర్‌బాబు, రాస్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

కృషి విజ్ఞాన కేంద్రాన్ని పరిశీలిస్తున్న అటారీ సంచాలకులు

ఆంధ్రజ్యోతి Sun, 05 May 2019
https://epaper.andhrajyothy.com/c/39108796



భూసార పరీక్షలతో భూమిలో పోషకాల గుర్తింపు

భాకరాపేట, న్యూస్‌టుడే: రైతులు తమ భూముల్లో భూసార పరీక్షలు చేయించుకోవడం వల్ల భూమిలోని పోషకాలను గుర్తించవచ్చని రాస్, కృషి విజ్ఞాన కేంద్రం సోమశేఖర్ బాబు తెలిపారు. సోమవారం చిన్నగొట్టిగల్లు మండలం, దీన్‌దార్‌పల్లి పంచాయతీలోని కుమ్మరపల్లి, బుడ్డారెడ్డిగారిపల్లి, రెడ్డివారిపల్లిలోని రైతులకు భూసార పరీక్ష, దాని ప్రాముఖ్యం గురించి తెలియజేసి మట్టినమూనాల సేకరణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తాను పండించే భూమిలో గల ఉదజని సూచిక, పోషకాల శాతం తెలుసుకొని అందుకనుగుణంగా ఎరువులను వాడాలన్నారు. భూసార పరీక్షల ద్వారా సమస్యాత్మక నేలలు గుర్తించి వాటిని బాగు చేసుకోవచ్చన్నారు. ఇందులో భాగంగా శాస్త్రవేత్తలు మూడు గ్రామాల నుంచి సుమారు 200 మట్టి నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో నిక్రా ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ ఆనంద్, రైతులు పాల్గొన్నారు.

భూసార పరీక్షల కోసం మట్టినమూనాలు సేకరిస్తున్న శాస్త్రవేత్త సోమశేఖర్



టమాటకు ప్రత్యామ్నాయంగా ఆముదం

రేణిగుంట: వర్షాధార వ్యవసాయం ఉన్న ప్రాంతాల్లో టమాటా పంటలకు ప్రత్యామ్నాయంగా ఆముద పంటను ప్రదర్శనా క్షేత్రాల ద్వారా ప్రవేశపెట్టాలని వ్యవసాయ సాంకేతిక వినియోగ, పరిశోధన సంస్థ, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి సంచాలకులు వైజీ ప్రసాద్ సూచించారు. ఆయన శనివారం కరకంబాడి పంచాయతీ వనస్థలిలో ఉన్న రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ స్వల్పకాలిక పంటలైన తీపి మొక్కజొన్న, బేబీకార్న్ వంటి పంటలపై ప్రదర్శనా క్షేత్రాల ద్వారా అధిక లాభాలను గడించేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వానపాముల ఎరువు తయారీ, మిద్దెతోటల పెంపకం, పెరటితోటల పెంపకం వంటి విధానాలను రైతులకు చేరువచేయాలని తెలిపారు. భూసారాన్ని మెరుగు పరచడం ద్వారా అధిక పంట ఉత్పత్తి సాధించవచ్చని చెప్పారు. కేవీకేలోని ఔషధ మొక్కల నర్సరీ, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ కేంద్రం, వేరుశనగ, మినుము, పెసర విత్తనోత్పత్తి క్షేత్రాలను ఆయన సందర్శించారు. భారత నూనెగింజల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త సుధాకర్‌బాబు, కేవీకే ప్రధాన శాస్త్రవేత్త శ్రీనివాసులు, కేవీకే శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

కేవీకే ఉత్పత్తులను పరిశీలిస్తున్న డా.వైజీ ప్రసాద్

సాక్షి Sun, 05 May 2019
https://epaper.sakshi.com/c/39108929